క్లుప్తంగా

గ్రంథాలయంలో వసతులు భేష్

ధర్మవరం అర్బన్: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ బుధవారం ధర్మవరం గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, రోజుకు ఎంతమంది పాఠకులు వస్తున్నారు, వారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని గ్రంథాలయ అధికారి అంజలి సౌభాగ్యవతిని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో కల్పించిన వసతులకు ఆమె సంతృప్తి చెంది అభినందించారు.

ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలి

పుట్టపర్తి: వచ్చే ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి, ఏరువాక కో–ఆర్డినేటర్ రామసుబ్బయ్య, వ్యవసాయ శాస్త్రవేత్త రవికిషోర్ సూచించారు. మన పంచాయతీ–మన వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, రైతులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం బుక్కపట్నం వ్యవసాయ కార్యాలయంలో బుధవారం జరిగింది. రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. రబీ సీజన్‌లో సాగు చేసిన పంటల వివరాలను, వాటి స్థితిగతులను వివరించి, వచ్చే ఖరీఫ్‌లో ఏఏ పంటలు సాగు చేయాలి, నీటి యాజమాన్యం, ఎరువుల వాడకం తదితరాలను వివరించారు. వ్యవసాయ పంచాంగాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ సతీష్, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, నాగలక్ష్మి, రమణయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటచౌదరి, గ్రామ చైర్మన్ ఆదినారాయణ, ఏఈఓలు సునీత, సుధ, వైఎస్సార్‌సీపీ నేతలు కేశప్ప, విజయభాస్కర్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

‘కుబైర్ స్టీల్స్’లో అగ్ని ప్రమాదం

- ఏడుగురు కార్మికులకు స్వల్ప గాయాలు

హిందూపురం అర్బన్: కర్ణాటక సరిహద్దు గోళ్లాపురం పారిశ్రామికవాడలోని కుబైర్ స్టీల్స్ కర్మాగారంలో బుధవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కర్మాగారం ఆవరణలో ఉదయం 10 గంటల వేళ మంటలు చెలరేగడంతో ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్, సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు. కర్మాగారంలో 300 మంది కార్మికులు పని చేస్తుండగా.. ప్రమాదంలో కృష్ణ, సోలబ్, పంచరత్తన్, ప్రవీణ్ కుమార్, డింపుల్ కుమార్, బిట్టప్ప, త్రిభువన్‌లు గాయపడ్డారు. వారిని వెంటనే గౌరీబిదనూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ... తుక్కు ఇనుము ఉన్న ప్రాంతంలో ఖాళీ పెయింట్ డబ్బాలు ఉంచారని, వాటి నుంచే మంటలు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. హిందూపురం రూరల్ సీఐ శ్రీనివాసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి దారి తీసిన కారణాలపై ఆరా తీశారు.

కమనీయం.. రాములోరి కల్యాణం


సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కదిరి టౌన్: అయోధ్య సీతారాముల కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి రాములోరి కల్యాణం తిలకించి తరించారు. ఇందుకు కదిరిలోని బాలుర కళాశాల ప్రాంగణం వేదికైంది. కదిరి సేవాభారతి ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన అర్చక బృందం బుధవారం రాత్రి శాస్త్రోక్తంగా మేళ తాళాల మధ్య సంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తుల ‘జై శ్రీరామ్’ నినాదంతో సభా ప్రాంగణం ప్రతిధ్వనించింది. తిరుపతికి చెందిన గాయకులు అన్నమాచార్య కీర్తనలతో అలరించారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ‘అయోధ్య సీతారాములు, కల్యాణోత్సవ విశిష్టతను చక్కగా వివరించారు. అనంతరం చాగంటిని, టీటీడీ ఈఓ ధర్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమగట్టు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, సేవా భారతి అధ్యక్షులు చెన్నరాయశెట్టి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


చాగంటి కోటేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం


హాజరైన భక్తులు

సంక్షేమ వారధులు ‘వలంటీర్లు’

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

కనగానపల్లి(చెన్నేకొత్తపల్లి): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ చేరవేస్తున్న వలంటీర్లు సంక్షేమ వారధులని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. చెన్నేకొత్తపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం వలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో చంద్రబాబు ప్రజలను మోసం చేస్తే, సీఎం వైఎస్ జగన్ వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించారన్నారు. దీంతో వలంటీర్ల వ్యవస్థ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వలంటీర్లను సన్మానించి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జిగ అంజలీ, జెడ్పీటీసీ సభ్యుడు మెట్టు గోవిందురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నర్శిరెడ్డి, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదుకున్న ‘ప్రమాద బీమా’

తాడిమర్రి: ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తికి వ్యక్తిగత రుణం మంజూరు సమయంలో బ్యాంకు వారు చేసిన ప్రమాద బీమా ద్వారా ఆ కుటుంబానికి రూ.20లక్షల పరిహారం అందింది. వివరాలిలా ఉన్నాయి. యల్లనూరు మండలం కోమటికుంట్లకు చెందిన ఆది ఆంధ్ర బాలరాజు నార్పల మండలం గంగనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్‌మేన్‌గా పని చేస్తుండేవాడు. ఏడాది క్రితం తాడిమర్రి స్టేట్‌బ్యాంక్‌లో వ్యక్తిగత రుణం తీసుకున్నాడు. ఆ సమయంలో బ్యాంక్ సిబ్బంది రూ.1,000 కట్టించుకుని ప్రమాద బీమా పాలసీ చేశారు. ఆరు నెలల క్రితం పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ ట్రాక్టర్ కింద పడి బాలరాజు మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఈ విషయం స్టేట్ బ్యాంక్ అధికారులకు తెలిపి బీమా కోసం క్లెయిమ్ చేసుకున్నారు. ఈ మేరకు నామినీ అయిన భార్య ఆది ఆంధ్ర లావణ్య పేరిట రూ.20 లక్షల బీమా మంజూరైంది. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో నామినీకి బుధవారం బ్యాంకులో అందజేశారు.

నాణ్యమైన వైద్యసేవలందాలి

- ఎఫ్ఆర్ఎస్ నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్


వైద్యులతో సమీక్షిస్తున్న డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్

హిందూపురం టౌన్: పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని వైద్యాధికారులను డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్ ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రికి బుధవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఓపీ, ఐపీ సేవలు, మందుల సరఫరా, వార్డుల నిర్వహణపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్‌కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రుక్మిణమ్మను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు, ఆహారం ఇతర లోటుపాట్లపై ఆరా తీసారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో విభాగాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సమయపాలన ముఖ్యమని, ఎఫ్ఆర్ఎస్‌ను గట్టిగా అమలు చేస్తున్నామన్నారు. సమయపాలనలో క్రమశిక్షణ పాటించని వారిపై, ఎఫ్ఆర్ఎస్ నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రాంట్ లీవ్ లేకుండా ఆస్పత్రికి హాజరుకానీ వారికి నోటీసులు ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

స్టెమీ కార్యక్రమం ద్వారా గుండెకు చికిత్స..

ప్రభుత్వ ఆస్పత్రిలో అందే ప్రతి సేవ ఉచితమన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని విభాగాల్లో ప్రభుత్వం ఉచిత వైద్యసేవలందిస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో 22 ప్రభుత్వ ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, హెల్త్ సెంటర్లలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్ (స్టెమీ) సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గుండెపోటు బాధితులకు గోల్డెన్ అవర్‌లో 40 నిమిషాల్లోనే చికిత్స అందించడం ద్వారా బాధితులను ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేయడమే స్టెమీ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హిందూపురంలోని ప్రభుత్వాస్పత్రిలో 8 మంది రోగులకు ప్రాణాపాయం తప్పేలా చేసిన వైద్యులను అభినందించారు.

కొరత లేకుండా చర్యలు..

హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నెలా విజయవాడలో వాకిన్ ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల పోస్టులు భర్తీ చేశారన్నారు. అలాగే ఆస్పత్రిలో నర్సింగ్ సిబ్బంది కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఆ పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిలో డీ–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి డాక్టర్ రాజగోపాల్ సారధ్యంలో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, ఈ విభాగంలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని భర్తీ చేసేలా ప్రతిపాదనలు పంపినట్లు గుర్తు చేశారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

మడకశిర రూరల్: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు డీఈఓ మీనాక్షి సూచించారు. మడకశిర మండలం గుండుమలలోని కేజీబీవీని బుధవారం ఆమె తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల విద్యాప్రగతి, సౌకర్యాలపై ఆరా తీశారు. పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జీసీడీఓ శివమాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐక్యతకు దేశీయ భాషలే పట్టుగొమ్మలు


మాట్లాడుతున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి

ధర్మవరం అర్బన్: దేశ ఐక్యతకు దేశీయ భాషలే పట్టుగొమ్మలని డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి పేర్కొన్నారు. ధర్మవరంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ తమ మాతృభాషని కాపాడుకున్నప్పుడే భాషా సంస్కృతులు పరిరక్షించుకున్నట్లన్నారు. మాతృభాషను కాపాడుకుంటూ ఇతర భాషల్ని నేర్చుకోవడం ద్వారా శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని తెలిపారు.

కదిరి అర్బన్: పట్టణంలోని ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాష విశిష్టతను అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆదినారాయణ, హైదరాలి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: పట్టణంలోని సూర్య ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో బుధవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు తెలుగు భాష గురించి ఉపాధ్యాయులు వివరించారు.

పుట్టపర్తి: బుక్కపట్నం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సయ్యద్ మగ్బుల్ హుస్సేన్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ మాతృభాషపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. అనంతరం తెలుగు సాహిత్యం పుస్తకాన్ని పంపిణీ చేశారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యండి


నీరాలవంక తండాలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి కోరారు. నీరాలవంకతండా, బాపనకుంట, శీకివారిపల్లి, రెడ్డికుంట తండాలో బుధవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముద్రించిన కరపత్రాలను గడప గడపన పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ రఘునాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి, మాజీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ప్రసాద్, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు యర్ర సూరి, రవీంద్రారెడ్డి, చంద్రానాయక్, శ్రీరాములునాయక్, లక్ష్మానాయక్, డీలర్ వెంకటేష్‌నాయక్, సల్లప్పనాయక్, రాజేంద్రనాయక్, రంగానాయక్, ఆనంద్‌నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుబ కార్పొరేషన్ చైర్మన్‌కు పరామర్శ



కోటి బాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సమన్వయకర్త బోయ శాంతమ్మ

బత్తలపల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబును ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ బుధవారం బత్తలపల్లిలోని స్వగృహంలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ కోటి సుధను పరామర్శించి, ఆమెకు ధైర్యం చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తనకల్లు: మండలంలోని కొర్తికోటకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మాతంగి తిమ్మయ్య (52) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గ్రామ గృహసారథిగా ఆయన పనిచేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బెంగుళూరుకు వెళ్లి అక్కడ బేల్దార్ పనితో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలోనే గృహ నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్న ఆయన ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. తిరుపతిలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను డిశ్చార్జ్ చేసుకుని కుటుంబసభ్యులు స్వగ్రామానికి తీసుకురాగా బుధవారం మృతి చెందారు. మృతునికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

రామగిరి: విద్యుత్ షాక్‌కు గురై ఓ వివాహిత మృతి చెందింది. పోలీసులు తెలిపిన మేరకు... రామగిరి మండలం పేరూరు సమీపంలోని పెదయ్యగారికొట్టాలకు చెందిన రమాదేవి (36), అక్కులప్ప దంపతులకు ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. వ్యవసాయ పనులతో జీవనం సాగించేవారు. బుధవారం ఉదయం ఇంటి వద్ద బాత్‌రూమ్‌కు వెళ్లిన రమాదేవి... అక్కడ తెగిపడిన విద్యుత్ వైర్లను గమనించక కాలు పెట్టింది. దీంతో షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో పెయింటర్‌కు తీవ్రగాయాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో కొత్త ఇంటికి రంగులు కొడుతున్న పెయింటర్ నవీన్‌కుమార్ మెయిన్ లైన్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతడిని తోటి కూలీలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం అతడిని అనంతపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న చైర్మన్

ప్రశాంతి నిలయం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సంస్కృతి విద్యాసంస్థల చైర్మన్ బీడుపల్లి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సంస్కృతి విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న యూత్ ఫెస్టివల్‌లో భాగంగా మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం బహుమతులు అందజేశారు.

విరాళం అందజేత

కదిరి అర్బన్: ఈ నెల 25న జరిగే బంజారాల సింహగర్జన సభకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ రూ.10 వేల విరాళం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బంజారా సేవాసంఘం నేతలు పాల్గొన్నారు.

యువకుడి గొంతు కోసిన స్నేహితుడు


గాయపడిన షకీల్ (ఫైల్)

కదిరి టౌన్: పాత కక్షలను మనసులో ఉంచుకుని స్నేహితుడిపై యువకుడు కత్తితో గొంతు కోసిన ఘటన కదిరిలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కంచుకోటకు చెందిన షకీల్‌కు బంగారు షాపు ఉంది. ఇతనికి అశ్వాఖ్ అనే స్నేహితుడు ఉన్నాడు. వీరి మధ్య ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. బుధవారం రాత్రి టవర్ క్లాక్ సమీపంలో పాన్‌షాపు వద్దకు వచ్చిన షకీల్‌ను అక్కడే ఉన్న అశ్వాఖ్ తారసపడ్డాడు. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అశ్వాఖ్ సమీపంలో పండ్ల వద్ద ఉన్న కత్తి తీసుకుని షకీల్ గొంతు కోసి పారిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమివ్వడంతో వారు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుంచి బెంగుళూరుకు తరలించినట్లు బంధువులు తెలిపారు. అశ్వాఖ్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

తాడిమర్రి: నార్శింపల్లిలో మాజీ డీజీపీ జేవీ రాముడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జేవీఎం ఆర్డీటీ పాఠశాల 17వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. మాజీ డీజీపీ జేవీ రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, అభినందించారు. హెచ్ఎం ఎస్ఎం బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

కదిరి అర్బన్: అరుణాచలం పుణ్యక్షేత్రం గిరి ప్రదక్షిణకు కదిరి ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 23న ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జ్ డీఎం హరిత గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 90525 37054ను సంప్రదించి టికెట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

సైన్స్ ల్యాబ్‌కు భూమిపూజ

గాండ్లపెంట: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.15లక్షల పీఎం శ్రీ నిధులతో సైన్స్‌ల్యాబ్ నిర్మాణానికి హెచ్ఎం మధురాంబ ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజినీర్ రషీద్, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే ఆర్థికాభివృద్ధి

తాడిమర్రి: మహిళా చైతన్యంతోనే కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్డీటీ ఏటీఎల్ రుక్మాంగద పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆర్డీటీ పాఠశాలలో బుధవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కమనీయంగా శ్రీవారి కల్యాణం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీవారి కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

బత్తలపల్లి: వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఆయన పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట


విరాళం అందజేస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: గొర్లవాండ్లపల్లిలో సీతారాముల విగ్రహప్రతిష్టను గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు భజన, అన్నదానం చేశారు. రామాలయ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ రూ.50వేలు, పార్టీ నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి రూ.20వేలు, నాయకులు బత్తల హరిప్రసాద్ రూ.20వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ బికారిసాబ్, ఎంపీటీసీ నరసింహారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి ఎస్ఐగా వెంకటేశ్వర్లు

కనగానపల్లి(చెన్నేకొత్తపల్లి): చెన్నేకొత్తపల్లి ఎస్ఐగా పి.వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ శ్రీధర్‌ను బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ పి.వెంకటేశ్వర్లుకు సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు.

సైన్సుపై అవగాహన ఉండాలి

పుట్టపర్తి: ప్రతి ఒక్కరూ సైన్సు పట్ల అవగాహన కలిగి ఉండాలని రూరల్ అగ్రికల్చర్ అండ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు మదన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం పుట్టపర్తి పరిధిలోని బీడుపల్లి ఉన్నత పాఠశాలలో సైన్సుపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కిట్లు అందించారు.

జలకవనం బ్రోచర్లు విడుదల

ధర్మవరం అర్బన్: పెనుకొండ గగన్‌మహల్‌లో మార్చి మూడో తేదీన సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జలకవనం (రాయలసీమ జిల్లాలో నీటి సమస్యలపై కవి సమ్మేళనం) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్లను బుధవారం ధర్మవరంలోని కాలేజీ సర్కిల్‌లోనున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి, ధర్మవరం కన్వీనర్ వేణుగోపాలాచార్యులు, ఉపాధ్యాయులు లలితమ్మ, తులసీకుమారి, నాగేంద్ర, శాంతలింగం విడుదల చేశారు.

రాజహంస రాయల్ ప్యాలెస్

గజ్జలరెడ్డిపల్లి, మదనపల్లి మెయిన్‌రోడ్డు

కదిరి



అనంతపురం జిల్లాలో కన్‌స్ట్రక్షన్ రంగంలో
గత 25 సం॥లుగా 25 అపార్ట్‌మెంట్‌లు,
7 రెసిడెన్షియల్ విల్లాస్‌లు
నిర్వహించిన ఏకైక సంస్థ. జిల్లాలో మొట్టమొదటి

నాణ్యతలో రాజీలేని సంస్థ

25 YEARS OF EXPERIENCE

రాజహంస బిల్డర్స్‌వారి
25 సం॥లు వార్షికోత్సవ సందర్భంగా
ప్రత్యేక ఆఫర్ ఈ రోజు బుక్ చేసుకొన్నవారికి
రిజిస్ట్రేషన్ మరియు కార్ పార్కింగ్ ఫ్రీ ఆఫర్ కలదు.

మన కదిరిలో రాజహంసవారి మొదటి అపార్ట్‌మెంట్
భూమి పూజ మరియు నిర్మాణం మొదలు

—— : హైలెట్స్ : ——

- మదనపల్లి మెయిన్ రోడ్డుకు ఆనుకొని అన్ని రకాలుగా అనువైన స్థలం
- స్థలం ధరకే 3 బెడ్ రూమ్ ఫ్లాట్
- ఎదురెదురు తలుపులు లేకుండా ప్రతి ఇంటికి 4 ప్రక్కల గ్యాప్ ఇచ్చి (ఎవరికి వారే) ఉండే అరుదైనా ప్లానింగ్
- ఏ తలుపు తీసిన ఎదురింటి తలుపు కనబడకుండా డిజైన్ చేయడం జరిగింది.
- అపార్టుమెంట్‌లో ఇండిపెండెంట్ ఇల్లు
- ప్రతి ఇల్లు తూర్పు, ఉత్తరం వాకిళ్ళతో కలవు (పడమర, దక్షిణం ఫ్లాట్ లేవు)
- ప్రతి ఇల్లు ప్రతి రూం వాస్తుకు అనుగుణంగా కట్టబడింది.
- 2 లిఫ్ట్‌లు కలవు
- జనరేటర్ Backup సదుపాయం కలదు.
- స్విమ్మింగ్‌పూల్ కలదు.
- బ్యాంక్ ఋణ సదుపాయం కలదు.
- AHUDA వారి అనుమతి ద్వారానే కట్టబడుతుంది.


ఎస్. శ్రీనివాసులు
స్కూల్ అసిస్టెంట్ - కదిరి
మనకు కావలసిన విధంగా మన ఇంట్లో మార్పుచేసి మనకు అనుగుణంగా కట్టే బిల్డర్


సి. నారాయణరెడ్డి
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జీనులకుంట
కస్టమర్స్ చాలా సున్నితంగా ఇల్లు అప్పగించేంతవరకు బాధ్యతగా ఉంటారు.


సి. ఈశ్వర్ రెడ్డి
స్కూల్ అసిస్టెంట్ జీనులకుంట
ఇలాంటి బిల్డర్ కదిరికి రావడం చాలా సంతోషకరం.


యస్. జగన్నాథ్, టీచర్, ముటుకపల్లి
ఇంటిలోపల మనకు కావలసిన విధంగా కట్టించడము చాలా సంతోషకరం.


హరిబాబు, టీచర్, కదిరి
ప్రతి కస్టమర్‌తో అప్రోచ్‌గా, స్మూత్‌గా పరఫెక్ట్‌గా ఉంటుంది.


డి.ఎ. ప్రభాకర్, టీచర్, కదిరి
ప్రతి కన్‌స్ట్రక్షన్ నందు క్వాలిటీలో కాంప్రమైజ్ కాకుండ కడుతున్నారు.


ఎ. ప్రసన్నరాజేష్, ప్రిన్సిపల్ సైంటిస్ట్, అగ్రికల్చర్ రీసర్చ్ స్టేషన్, కదిరి
లావాదేవీలు అన్ని కూడా కరెక్టుగా వున్న మంచి బిల్డర్స్


బి. వెంకటరామయ్య, రియల్ ఎస్టేట్, కదిరి
ఇంటీరియర్ డిజైన్స్‌తో మంచి సలహాలు ఇస్తూ ఇల్లు మంచిగా అధునాతన పద్ధతితో ఆకర్షణీయంగా కడతారు.


డా॥ కె.వేమన, ప్రిన్సిపల్ సైంటిస్ట్, అగ్రికల్చర్ రీసర్చ్ స్టేషన్, కదిరి
బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కు చాలా మంచిగా వుంటుంది.

నాణ్యతలో రాజీలేని సంస్థ. అత్యంత నాణ్యతతో అపార్టుమెంటు.
నాణ్యత వివరాలు : స్టీల్ - టాటా, జిందాల్, లిఫ్ట్ - ఎస్కో లిఫ్ట్, ట్యాప్స్ - జాక్‌వార్,
ఎలక్ట్రికల్ - వి. గార్డ్, హావెల్స్, జనరేటర్ - కిర్లోస్కర్, పైప్స్ - ఖజేరియా, జొమానీ, శానిటరీ - హిండ్‌వేర్, ప్యారీవేర్
రాయలసీమలోనే డ్రిప్ ఇర్రిగేషన్‌తో క్యూరింగ్ చేసే ఏకైక సంస్థ.

బుకింగ్ ఆఫీస్ : గజ్జల రెడ్డిపల్లి, మదనపల్లి మెయిన్‌రోడ్డు, కదిరి
రాజహంస శ్రీనివాసులు 9948266888, 9948466888
రాజహంస చంద్రశేఖర్ 9948366888


పి రాజేంద్రప్రసాద్, భూమి యజమాని


రాజహంస శ్రీనివాసులు, బిల్డర్